02.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/1/2024 6:53 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**బుధవారం** అక్టోబర్ 02, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష
ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:అమావాస్య రా10.44 వరకు
వారం:బుధవారం(సౌమ్యవాసరే)నక్షత్ర0:ఉత్తర
మ.12.22దుర్మహూర్తము:ఉ11.27 - 12.14
అమృతకాలం:ఉ6.12వరకురాహుకాలం:మ12.00 -
1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 30 వైఎస్ఆర్/కడప బుధవారం 02 అక్టోబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 30 YSR/KADAPA Wednesday, 02 October 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వాంగ్‌చుక్ నిర్బంధం ఆమోదయోగ్యం కాదు

### మండిపడిన రాహుల్



ఇంటర్నెట్ డెస్క్: అక్టోబర్ 01. (తరణం బ్యూరో)పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను సింగు సరిహద్దుల్లో దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనేపథ్యంలో ఆయన్ను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు.ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందల మంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదు. లద్దాఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న వృద్ధ పౌరులను దిల్లీ సరిహద్దుల్లో ఎందుకు నిర్బంధించారు? మోదీ రైతులపై పన్నిన చక్రవ్యూహం మాదిరిగానే ఇది విచ్ఛిన్నమవుతుంది. లద్దాఖ్ వాణిని మీరు వినవలసి ఉంది' అని ఆయన పేర్కొన్నారు. ఇక, సోనమ్ వాంగత్‌చుక్, ఆయన మద్దతుదారులను సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు సైతం స్పష్టంచేశారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో సెక్షన్ 163 విధించినట్లు ప్రకటించారు. ఇదిలాఉండగా.. పోలీసులు తనను నిర్బంధించారని సోమన్ వాంగ్‌చుక్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'నన్ను, 150 మంది పాదయాత్రదారులను వెయ్యి మంది పోలీసు బలగాలు కలిసి నిర్బంధించారు. మాలో చాలా మంది వృద్ధులు, ఆర్మీ నుంచి రిటైర్డ్ అయిన వ్యక్తులు ఉన్నారు. మా భవిష్యత్తు ఏంటో తెలియదు. మేము బాపు సమాధి వద్ద శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో.. ప్రజాస్వామ్య మాత.. హే రామ్!' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్ ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. ఐదేళ్ల క్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక, వారి డిమాండ్‌లలో ప్రధానమైనది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. ఇదిలాఉండగా.. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం విభజించింది. అందులో లద్దాఖ్ కూడా ఒకటి.

# అదొక మాస్టర్ స్ట్రోక్ ప్లానింగ్..'పేజర్ బ్లాస్ట్' ఆపరేషన్‌పై భారత ఆర్మీ చీఫ్ వ్యాఖ్య



దిల్లీ: అక్టోబర్ 01. (తరణం బ్యూరో)లెబనాన్ లో హెజ్‌బొల్లా శ్రేణులు లక్ష్యంగా కొద్దిరోజుల క్రితం ఇజ్రాయెల్ జరిపిన 'పేజర్ బ్లాస్ట్ ఆపరేషన్'తో ప్రపంచ అవాక్కయింది.దీనిపై భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ¬ాతీఎం జష్త్రఅవట స్పందించారు. ఆ గ్రూప్‌ను నిర్వీర్యం చేసే లక్ష్యంతో పేలుడు పదార్థాలతో ఉన్న పేజర్లను పంపేందుకు ఇజ్రాయెల్ ఒక షెల్ సంస్థను ఏర్పాటు చేయడంపై మాట్లాడుతూ.. అదొక మాస్టర్ స్ట్రోక్ అన్నారు. "మనం దాడులు మొదలుపెట్టిన రోజు యుద్ధం ప్రారంభమైనట్టు కాదు. ప్రణాళిక సిద్ధం చేసిన రోజే యుద్ధం మొదలైనట్టు" అని ద్వివేది వ్యాఖ్యానించారు. "ఇజ్రాయెల్ భిన్నంగా చేసింది. హమాస్ తమ ప్రధాన లక్ష్యమని నిర్ణయించుకుంది. తొలుత దానిని దెబ్బకొట్టింది. తర్వాత టార్గెట్ మార్చింది. పేజర్ల కోసం ఓ షెల్ కంపెనీని రూపొందించడమే ఇజ్రాయెల్ వేసిన భారీ ఎత్తుగడ" అని అన్నారు. చాణక్య డిఫెన్స్ డైలాగ్ వేదికగా ఆయన మాట్లాడారు. దీనిలోభాగంగా దేశవ్యాప్తంగా సమకాలీన అంశాలపై చర్చలు జరిపి జాతీయ, ప్రాంతీయస్థాయిలో భద్రతాపరమైన సవాళ్లను నవీన సాంకేతికతల సహాయంతో పరిష్కరించడానికి కావాల్సిన విధివిధానాలను రూపొందిస్తారు.

# 4లోగా అందరి ఖాతాల్లో 'సాయం' జమ కావాల్సిందే

### సీఎం చంద్రబాబు ఆదేశం



వరద బాధితులకు సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఉన్నతాధికారులుఅమరావతి: అక్టోబర్ 01. (తరణం బ్యూరో) వరద బాధితుల ఖాతాల్లో ఆర్థికసాయం జమకు సంబంధించిన సాంకేతిక సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం నాటికి అందరికీ పరిహారం పంపిణీ పూర్తి కావాలని స్పష్టంచేశారు. నష్టపోయిన వారిలో ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండటానికి వీల్లేదన్నారు. భారీవర్షాలు, వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వం నగదు విడుదల చేసినా.. సాంకేతిక సమస్యలతో 22,185 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదు. సాయం పంపిణీలో సమస్యలు, బాధితుల ఫిర్యాదులపై సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. 'రూ.602 కోట్ల పరిహారం పంపిణీకి సంబంధించి... లబ్ధిదారుల ఖాతాల్లో రూ.588.59 కోట్లు జమయ్యాయి. 97% మంది ఖాతాల్లోకి నగదు చేరింది' అని అధికారులు సీఎంకు వివరించారు. 'ఖాతా వాడకంలో లేకపోవడం, ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొన్ని ఖాతాలు క్లోజ్ కావడం, ఎకౌంట్ నంబరు తప్పుగా నమోదు కావడం, వివరాలు సరిగా లేకపోవడం తదితర సాంకేతిక సమస్యల కారణంగా 22,185 మంది ఖాతాల్లో సాయం జమ కాలేదు. బ్యాంకుకు వెళ్లి కేవైసీని పరిశీలించుకోవాలని వారికి సూచించాం. రెండు, మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది' అని తెలిపారు. ఇప్పటికీ కొంతమంది పరిహారం కోసం దరఖాస్తు చేస్తున్నారని.. వాటిని పరిశీలించి అర్హులైన వారికి సాయం అందిస్తున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. ఖాతాల్లో డబ్బు పడని వారు.. సచివాలయ సిబ్బందిని సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. దెబ్బతిన్న వాహనాలకు బీమా చెల్లింపు, రుణాల రీషెడ్యూల్, అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులు తదితర అంశాలపైనా సీఎంకు వివరించారు. మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకాక్‌లో ఘోరం

### స్కూల్ బస్సు మంటల్లో చిక్కుకొని 25 మంది చిన్నారులు మృతి



ఇంటర్నెట్‌డెస్క్: అక్టోబర్ 01. (తరణం బ్యూరో)థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది.సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉ ంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది.థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

# ఇజ్రాయెల్‌పై దాడి చేస్తే.. ఇరాన్‌కు అమెరికా స్ట్రాంగ్ వార్నింగ్



వాషింగ్టన్: అక్టోబర్ 01. (తరణం బ్యూరో)పశ్చిమాసియా భగ్గుమంటోన్న తరుణంలో మిత్ర దేశం ఇజ్రాయెల్ కు అమెరికా మద్దతుగా వ్యాఖ్యలు చేసింది. దానిపై నేరుగా దాడికి పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూఎస్ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఇరాన్‌ను హెచ్చరించారు.ఇజ్రాయెల్‌కు తనను తాను రక్షించుకునే హక్కు ఉందని పునరుద్ఘాటించారు."భద్రతాపరమైన పరిస్థితులు, ఇజ్రాయెల్ ఆపరేషన్ల గురించి ఆ దేశ రక్షణమంత్రితో నేను మాట్లాడాను. తనను తాను రక్షించుకునేందుకు ఇజ్రాయెల్‌కు ఉన్న హక్కుకు మా మద్దతు ఉంటుందని నేను స్పష్టం చేశాను. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై జరిగిన ఆ తరహా దాడులకు తావులేకుండా ఉండేందుకు సరిహద్దు వెంబడి హెజ్‌బొల్లాకు చెందిన నిర్మాణాలను నిర్వీర్యం చేయాల్సిన అవసరాన్ని మేం గుర్తించాం. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు తిరిగివెళ్లాలి. దానికి దౌత్యపరమైన తీర్మానం అవసరమని స్పష్టంచేశాను. ఇరాన్, దాని మద్దతున్న గ్రూప్‌ల నుంచి అమెరికా సిబ్బంది, మిత్రులను రక్షించుకునేందుకు యూఎస్ సంసిద్ధంగా ఉంది. ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి పాల్పడితే.. ఇరాన్ తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని లాయిడ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇజ్రాయెల్ నేర చర్యలకు శిక్ష తప్పదని, తమ దేశం తగురీతిలో స్పందిస్తుందని ఇరాన్ విదేశాంగమంత్రి నుంచి తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అమెరికా నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలాఉ ంటే.. హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా లక్ష్యంగా లెబనాన్ రాజధాని నగరం బీరుట్‌లో ఇజ్రాయెల్ భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ దాడిలో నస్రల్లా హతమయ్యాడు. అయితే ఎయిర్‌స్ట్రైక్స్ గురించి తమకు ముందుగా ఎలాంటి సమాచారం లేదని అమెరికా వెల్లడించిన సంగతి తెలిసిందే. "నిజానికి ఆపరేషన్ జరుగుతున్నప్పుడు నేను ఇజ్రాయెల్ రక్షణమంత్రితో మాట్లాడాను. కొన్ని గంటల క్రితమే ఆపరేషన్ ప్రారంభమైందని నాకు చెప్పారు" అని ఆస్టిన్ ఇదివరకు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో డీజేలపై నిషేధం

### సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్: అక్టోబర్ 01. (తరణం బ్యూరో)ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారితీస్తున్న డీజేలపై నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని డయల్ 100కు ఫిర్యాదులు పెరగడంతో పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర కొత్వాల్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజాసింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సీవీ ఆనంద్ డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్దయెత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని, ఈసారి శృతిమించి జరిగిందని, సీఎం రేవంత్‌రెడ్డి సైతం దీన్ని గమనించి ఆరా తీశారని సీవీ ఆనంద్ అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఇక నుంచి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పాషాఖాద్రీ.. డీజేల నిషేధానికి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు.

02.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/1/2024 6:53 PM Page 2



# హార్సిలీహిల్స్ టోల్ గేట్ వసూలుకు వేలం పాట పూర్తి

### రూ.45.20 లక్షలకు దక్కించుకున్న సి.అనిల్ కుమార్



మదనపల్లె అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ కు వాహనాల ప్రవేశ రుసుం వసూలుకు సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు.ఈ వేలం పాటలో పీలేరు నియోజకవర్గం,కలకడ మండలం,దొడ్డిపల్లికి చెందిన కే.అనిల్ కుమార్ 45.20 లక్షలకు హెచ్చు పాటపాడి దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది కాలానికిగాను ఈ వేలంపాట నిర్వహించడం జరిగిందని, హార్సిలీ కొండపైకి వెళ్లే ద్విచక్ర వాహనానికి రూ.50, ఆటోలకు రూ.70, కార్లకు రూ.100, పెద్దవాహనాలకు రూ.200లుగా ప్రవేశ రుసుము ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకే వాహనాల వద్ద రుసుం తీసుకోవాలని ఆయన సూచించారు.గత ఏడాది రూ.27.30 లక్షలకే గేటు వసూలును దక్కించుకోగా, ఈ ఏడాది చాలా మంది పోటీ పడడంతో రూ.45.20 లక్షలు పలకడంతో ప్రభుత్వం ఆదాయం పెరిగిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలం పాటదారులు, సబ్ కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు చెల్లించండి

### -కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ జిల్లా సాంఘిక సంక్షేమశాఖ సంయుక్త సంచాలకులు సరస్వతికి పిడిఎస్ యు వినతి.



కడప, చిన్న చౌక్, అక్టోబరు-01-(తరణం విలేఖరి)ప్రభుత్వ వసతి గృహాలైన ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించునట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో మంగళవారం కడప జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సాంఘిక సంక్షేమ సంయుక్త సంచాలకులు సరస్వతిని ఆమె ఛాంబర్ లో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ... గత పది నెలల నుండి పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్, మెస్ చార్జీలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ప్రధానంగా వసతి గృహ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,స్థానికంగా వసతి గృహ అధికారులు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, బాలికల వసతి గృహాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.వసతి గృహ అధికారులు, ఇన్చార్జి వసతి గృహ అధికారులుగా తమ సమీప వసతి గృహాలకు నియమించడం లేదని ఇష్టానుసారంగా వసతి గృహాల అధికారులను నియమించారన్నారు.ఇలా చేయడంవల్ల విద్యార్థుల పర్యవేక్షణ కొరవైందన్నారు. అదే విధంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు నూతన భవనాలు ఏర్పాటుచేసే దానికి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నాయకులు, నగర నాయకులు మనోజ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకోసం కాంగ్రెస్ పోరాటం ఇకపై తీవ్రతరం

### -మధు రెడ్డి.



కడప, చిన్న చౌక్, అక్టోబరు -01-(తరణం విలేఖరి)- 164 సీట్లతో కూటమి సర్కారును గెలిపిస్తే, అటు ఢిల్లీలో కూడా రాష్ట్ర ఎంపీల మద్దతుతో సర్కారు ఏర్పడితే, ఎదురు మనకు వీళ్లిచ్చేది ఏంటి? మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు, అలవికాని హామీలు, అతిశయోక్తులు మాత్రమేనని కాంగ్రెస్ యువనేత మధురెడ్డి అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు, తీవ్రమైన భావోద్వేగం, వేల కార్మిక కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన విషయం. దీన్ని ఇప్పుడు ప్రైవేటీకరణ చేయనంటూనే, తడిగుడ్డతో గొంతుకోసి ప్రయత్నాలు కేంద్రం చేస్తుంటే, నిమ్మకు నీరెత్తినట్టు కూర్చున్న ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని ఏమనాలి. 4000 ఉద్యోగులను అడ్డగోలుగా తీసేస్తూ, అటు ఆస్తులు తెగనమ్ముకుంటూ మోసం చేస్తుంటే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని అన్నారు.అందుకే విశాఖ ఉక్కు భవిత కోసం, కార్మికుల హక్కులకోసం, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రేపు విశాఖ ఉక్కును సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలుపుతారని మధు రెడ్డి అన్నారు..

# వృద్ధులకు పింఛన్లు పంపిణీ

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

రాజంపేట/ నందలూరు. అక్టోబర్ 1(తరణం ప్రతినిధి)నందలూరు మండలం టంగుటూరు గ్రామపంచాయతీ గట్టుమీదపల్లిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి. మంగళవారం తెల్లవారుజామున నుండి పింఛన్ పంపిణీ కార్యక్రమం మొదలెట్టారు. గట్టుమీద పల్లెలో పింఛన్ పంపిణీ చేస్తుండగా గ్రామ ప్రజలు భారీ స్థాయిలో చేరుకొని తమ గ్రామంలో ఉన్న మంచినీరు, సిసి రోడ్డు, ఉపాధి హామీ మరికొన్ని సమస్యలను మేడా విజయ శేఖర్ రెడ్డి కి తెలియజేశారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తెలుపడానికి గ్రామ సర్పంచులను ప్రజల నుండి జగన్ దూరం చేశారని రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, వాలంటీర్లకు ఇచ్చిన విలువ కూడా సర్పంచలకు ఇవ్వకపోవడం బాధాకరమని, గ్రామ పంచాయతీలకు సర్పంచలే మూలస్తంభాలని, అలాంటి వారికి వైసీపీ ప్రభుత్వం విలువ లేకుండా చేసిందన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం వారి చేతి కందకుండా చేసి పంచాయతీల సర్పంచలను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత జగనకే దక్కుతుందన్నారు. కేంద్రప్రభుత్వ నిధులను సైతం ఇతర అవసరాలకు మళ్లించడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం, మోటార్ల మరమ్మతులు తదితర పనులు చేపట్టేందుకు సైతం నిధులు లేకపోవడం, సర్పంచులకు స్తోమత లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వాలెంటర్ వ్యవస్థను తెచ్చి సర్పంచలను నామమాత్రులుగా మార్చారని, వైసీపీ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. త్వరలో అన్ని సమస్యలను తగిన రీతిలో పరిష్కరిస్తామని



హామీ ఇవ్వడంజరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మంగళూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్క యానాది, గుజ్జుల ఈశ్వరయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చుక్క కొండయ్య, ఆడుపూరు గురుకుల పాఠశాల చైర్మన్ మురళి, చింతకాయలపల్లి స్కూల్ చైర్మన్ తోకల వెంకటరమణ, షేక్ అల్లా బకాష్, హరి, బెల్లంపల్లి బాల నరసింహులు, బెల్లంపల్లి మల్లెం కొండయ్య, టంగుటూరు మల్లికార్జున, బెల్లం చిన్నయ్య, ఉప్పులపాటి వెంకటయ్య, చప్పిడి గిరి గోపాల్, బెల్లం అంకయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అందరి మన్ననలు పొందుతున్న ఆ ఇద్దరు

### సమాజ సేవకు అసలైన నిర్వచనం..

నెల్లూరు అక్టోబర్ 1(తరణం బ్యూరో )మొక్కుబడిగా ఉద్యోగం చేశామా.. ఇంటికి వెళ్లామా అన్నట్లు కాకుండా.. ఆ ఇద్దరు.. డివిజన్లో ఉండే అందరి మన్ననలు పొందుతున్నారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటికి చేర్చడంతో పాటు.. డివిజన్ లో ఉండే ప్రజలకు అండగా ఉంటున్నారు.. వృద్ధులకు, వికలాంగులకు ఉదయాన్నే చిరునవ్వుతో పింఛన్ అందిస్తూ.. సేవకు నిజమైన అర్థం చెబుతున్నారు.. వారే 47వ డివిజన్ సచివాలయంలో పనిచేసే వేల్ఫేర్ సెక్రటరీ, మహిళా పోలీసులు లక్ష్మీ, పద్మాలు..ఆప్యాయంగా మాటలు కలుపుతారు..అవ్వా..తాత..అన్నా అంటూ.. ఇంటింటికి వెళ్లి ఉదయాన్నే పింఛన్ ఇస్తారు.. అనారోగ్య కారణాలతో కూతుర్ల దగ్గరో.. కొడుకుల దగ్గరో ఉంటున్న వృద్ధులకు సైతం వారి ఊరికి వెళ్లి పింఛన్ అందిస్తారు.. మేమున్నామనే భరోసా ఇస్తున్నారు.. నారాయణ హాస్పటల్, దూర ప్రాంతాల్లో వృద్ధులు ఉన్నా.. స్వంత ఖర్చులతో అక్కడికి వెళ్లి వారికి పింఛన్ అందిస్తూ వృద్ధుల ఆశీస్సులు పొందుతున్నారు.. తక్కువ సమయంలోనే డివిజన్ లో ఉండే



అందరి మన్ననలు పొందుతూ.. నిజమైన సేవకులుగా.. ఉన్నతాధికారుల ప్రశంసలు.. డివిజన్ ప్రజలు ఆశీస్సులు పొందుతున్నారు లక్ష్మీ, పద్మాలు.. ఇలాంటి వారు ప్రతి సచివాలయంలో ఉంటే.. ప్రభుత్వానికి, డివిజన్ కు మంచి పేరు వస్తుందని పలువురు అభినందిస్తున్నారు..

# అభయ ఆంజనేయ స్వామి ఆలయ భూములు అమ్మారనేది అవాస్తవం

### సిటియం 2 సర్పంచ్ భర్త అక్రమాలు అడ్డుకొంటు న్నందుకే తమపై దుష్ప్రచారం బండపల్లి భూకబ్జాలు నిరూపించేందుకు సిద్ధం ప్రభుత్వ భూములు అక్రమణలపైన ఆధారాలు చూపిస్తాం.

### సిటియం పంచాయతీ కూటమి నేతలు వెల్లడి

మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లె మండలం, సి.టి.యం-2 క్రాస్ రోడ్డు(గ్రామ సర్పంచ్ భర్త గత ప్రభుత్వం లో ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మరియు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ల పేర్లు చెప్పి అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రైవేటు, ప్రభుత్వ భూములు, స్మశాణ భూములు, వంకలు కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడని కూటమి పార్టీ ల నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఉమ్మడి పార్టీ ల కు చెందిన ఉమ్మడి సిటియం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రెడ్డి రాం ప్రసాద్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చల్లా నరసింహులు, రాయలసీమ జోనల్ ఇంచార్జి ఓసూరి కిరణ్, చల్లా శ్రీనివాసులు, కొసూరి వేమన్న, మిట్టపల్లి రాజు, మిట్టపల్లి భాను, మిట్టపల్లి బాబు, జనసేన వెంకట శివ, పూల రమణ, జె. నాగరాజు, శంకర్ రెడ్డి, నరసింహులు, కూరాకుల సురేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి రాం ప్రసాద్ మాట్లాడుతూ సిటియం గ్రామ పంచాయతీలో అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి తమ ముత్తాత మాజీ సర్పంచ్ దాకరాజు ఇచ్చిన మాన్యం భూమి లో 2001 లో మూడు ఎకరాలు అమ్మి రిజిస్టర్ చేయించడం జరిగిందని గుర్తు చేశారు. అందులో తమ ప్రమేయం ఏమి లేదని, తాను సాక్షి సంతకం పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాగా పత్రికల్లో వచ్చిన విధంగా ఆలయ మాన్యం భూములు అమ్మే శానని వచ్చిన వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదన్నారు. పంచాయతీ లో సర్పంచ్ భర్త భూ కబ్జా లను అడ్డుకొని, బయట పెడుతున్నందుకు తనపై భురద జల్లు తున్నారన్నారు. ఇరవై ఏళ్ళ క్రితం జరిగిన దాన్ని పత్రికల ద్వారా కించపరిచే విధంగా రాయడాన్ని ఖండించారు. ప్రస్తుతం ఆలయం



వున్నా ఎకరా 36 సెంట్లు భూమిలో 70 సెంట్లు భూమి ని గతంలో అక్రమ రికార్డులు సృష్టించి అమ్మే ప్రయత్నం చేశారని విమర్శించారు. దీన్ని రద్దు చేయాలని 2020 ఆగష్టు 17 న పిర్యాదు చేసిన ఇప్పటికి అది పెండింగ్ లోనే ఉందన్నారు. ఇప్పటికైన ఆలయం భూమి ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే తనపై బురద చల్లడం జరుగు తోందన్నారు. బిజెపి రాయలసీమ జోనల్ ఇంచార్జి ఓసూరి కిరణ్ మరియు నరసింహులు మాట్లాడుతూ సిటియం క్రాస్ రోడ్డు లో 832 సర్వే నెంబర్ లో చెరువు పోరంబోకు స్థలం లో ప్రజా అవసరాలు కోసం డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తే సర్పంచ్ అత్త పేరుతో స్వాధీనపర్చు కొని బాడుగకు ఇచ్చుకొన్నారని ఆరోపించారు. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్వే నెంర్ 779/2 ఇందిరమ్మ కాలనీ లో వంద మందికి పైగా అనర్హులకు కేటా యించారని విమర్శించారు. దోబి కాలనీ లో రజకులకు ఇంటి పట్టాలు గతంలో ఇవ్వడం జరిగిందని అందులో కూడా ఇతర కులాల వారికీ అమ్ము కొని సొమ్ము చేసుకున్నారని విమర్శలు గుప్పించారు. కొత్త పెట్ట స్మశానాన్ని వదలకుండా కబ్జా దారులు పెన్సింగ్ వేశారన్నారు. సంజీవనగర్ లే ఔట్ లోను ప్రజా అవసరాలకు కేటా యించిన స్థలం పైన పేక్ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, తిరిగి ప్రజా అవసరాలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పంచాయతీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేడే మహాలయ పక్ష అమావాస్య

### తిలాతర్పణం చేయండి. పితృదేవతల అనుగ్రహం పొందండి. మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా.. సామూహిక తిలా తర్పణకార్యక్రమం కడపగాయత్రి సదనంలో

కడప, కార్పొరేషన్ అక్టోబర్ 1(తరణం విలేకరి) మహాలయ పక్షఅమావాస్య సందర్భంగా పెద్దలకు తిలాతర్పణం కార్యక్రమం చేసేదానికి బ్రాహ్మణల సౌకర్యార్థం చిన్న చౌక్ బైపాస్ రోడ్ లోని గాయత్రి సదనంలో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య, అర్చక పురహిత సంఘం, జిల్లా బ్రాహ్మణ సంఘం , ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సంఘాల నాయకులు తెలియజేశారు నేటి ఉదయం. 10 గంటలకు తిలా తర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కార్యక్రమానికి వచ్చేటటువంటి బ్రాహ్మణులు పంచ, టవలు ,చెంబు,గ్లాసు, ఉద్ధరిని, ఆర్గ పాత్ర, తెచ్చుకోవాలని మిగతా సామాన్లు బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో గాయత్రి సదనం వాళ్లు అందజేస్తారని తెలిశారు, కాబట్టి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని పితృదేవతల పాత్రకు కృపలు కావాలని కోరుకుంటున్నామని బ్రాహ్మణ సంఘం నాయకులుతెలిపారు. పితృదేవతల ఆశీర్వాదం ఉంటే వంశ వృద్ధి, ఆర్థిక ఎదుగుదల, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, కుటుంబ చికాకులు తొలిగిపోతాయని, పిల్లలు మంచి బుద్ధులు సత్ప్రవర్తన, ఏర్పడేదానికి అవకాశం ఉంటుందని ప్రముఖ పురహితులు, ఆధ్యాత్మికవేత్తలు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ గోపీనాథ్, శివరావు, ఏఎస్ .బాలకృష్ణ, బాలాజీ, చంద్రశేఖర్. ఉమామహేశ్వరరావు, మాచిరాజు రమణయ్య , ముని రామచంద్ర రావు, శంకర్ నారాయణ, అర్చక వు రోహిత సంఘ నాయకులు పిడతల గోపాలకృష్ణ, శశి స్వామి,, కిషోర్. శేఖర్. గ ణ శ్, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు, పి వి ఎస్ వి ప్రసాదరావు,ఐ. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

02.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/1/2024 6:53 PM Page 3



# అంగరంగ వైభవంగా వాసవి కన్యకాపరమేశ్వరి దసరా ఉత్సవాలు

### శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారిశాల దసరా ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో

కడప, కార్పొరేషన్, అక్టోబర్ 1 (తరణం విలేఖరి)ఈనెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు శ్రీ వాసవి కన్య కాపరమేశ్వరు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు. ఉత్సవాలు నిర్వహిస్తున్నామని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దసరా ఉత్సవాల కమిటీ తెలియజేశారు.మొదటి రోజు 3వ తేదీ శ్రీ దీక్షా బంధన దేవి అలంకారం.రెండవరోజు 34వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం..మూడవరోజు 5వ తేదీ శ్రీ అన్నపూర్ణ దేవిఅలంకారం.నాలుగువ రోజు 6వ తేదీ శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం..ఐదవ రోజు 7వ తేదీ శ్రీ మోహిని దేవి అలంకారంఅరవరోజు 8వ తేదీ శ్రీ త్రిపుర సుందరి దేవి అలంకారం..ఏడవరోజు 9వ తేదీ శ్రీ సరస్వతి దేవి అలంకారం.ఎనిమిదవ రోజు 10వ తేదీ శ్రీ మహిషాసుర మార్థిని దేవి అలంకారం.తొమ్మిదవ రోజు 11వ తేదీ శ్రీ వాసవి



కన్యకాపరమేశ్వరిఅలంకారం.బిందెసేవ రోజు ప్రత్యేక ఆకర్షణగా కర్ణాటక నుంచి గజరాజు (ఏనుగు) పైన అమ్మవారి ప్రతిమతోఊరేగింపు.పదవ రోజు 12 వ తేదీ శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం.పదకొండవ రోజు 13వ తేదీ దోలాధిరోహణ పవలింపు సేవ. కార్యక్రమాలు ఉంటాయని వాసవి కన్యకాపరమేశ్వరి కమిటీ వారు తెలిపారు.

# కడప ఉక్కు పరిశ్రమకోసం కృషి చేయండి

### -మంత్రికి వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి సంఘ నాయకులు.

కడప, చిన్న చౌక్, అక్టోబరు-01-(తరణం విలేఖరి)- విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన కడప ఉక్కు పరిశ్రమకోసం కృషి చేయాలని జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు విద్యార్థి సంఘ నాయకులు రవిశంకర్ రెడ్డి, జయవర్ధన్, సుబ్బారాయుడు, శంకర్ లు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కడప జిల్లాలో ఒక్కపరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం చాలా బాధాకరమని, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే అనేక వేల మందికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వాలు మూడు ప్రదేశాలలో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశాయితప్ప నిర్మాణం విషయంలో అలసత్వం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ జరిగితే అనేక వేల కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికే 400 మంది కార్మికులను తీసేసినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో విశాఖ ఉక్కును కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని వారు వాపోయారు.అలాగే పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించ లేమని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కౌన్సిలింగ్ కి లేఖ రాయడం



చాలా బాధాకరమన్నారు.రాయలసీమ ప్రాంతంలోని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే కరోనా టైంలో తమ ప్రాణం శత్రువు లెక్క చేయకుండా సేవలందించిన కొన్నివేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ నర్సులను పర్మినెంట్ చేసేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జిలు గత ఏడాది నుండి పెండింగ్లో ఉన్నాయని వెంటనే విద్యార్థులయొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాటిని విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కడప సేవా రత్న పురస్కారం అవార్డు

### అభి చారిటబుల్ ట్రస్ట్ కు మరో పురస్కారం.

కమలాపురం, అక్టోబర్ 1(తరణం విలేకరి)ఉత్తమ సేవలు అందించిన అభి చారిటబుల్ ట్రస్ట్ కు మరో పురస్కారం అందింది .కడప పట్టణంలోని వైయస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు జరిగిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం మానవత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి అన్నదానం, రక్తదానం, వికలాంగులకు వీల్ చైర్లు, రోడ్ల పైన ఉన్నటువంటి అనాధల అభాగ్యులకు అంత్యక్రియలు నిర్వహించడం,దుప్పట్లో, పంపిణీ అలాగే ఉచిత అంతిమయాత్ర ఉచిత బాడీ ఫ్రీజర్ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్న అభిచారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తించి కడప సేవారత్న పురస్కారం ను పలువురు ప్రముఖులు చేతుల మీదుగాఫౌండర్ చైర్మన్ డాక్టర్ విజయబాబు కు మెమెంటో షీల్డ్ ను అందజేసి సన్మానించారు.



ఈ సందర్భంగా అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ మాట్లాడుతూ ట్రస్ట్ కు వచ్చిన ఈ పురస్కారములు మా సంస్థ సభ్యులకు, దాతలకు, మా సంస్థకు సహాయ సహకారాలు అందించే పెద్దలకు, అంకితమిస్తున్నామన్నారు.

# ప్రజలకు ఏ కష్టం లేకుండ చూసేందుకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం లో ప్రజలకు ఏ కష్టం లేకుండ చూసేందుకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం పండుగలా కొన సాగిస్తున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాష అన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కొనసాగింది. ఎమ్మెల్యే షాజహాన్ బాష పింఛన్ల పంపిణి కార్యక్రమం లో నేరుగా పాల్గొని లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో మునుపెన్నడు లేని విధంగా వయో వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, దీర్ఘ కలికా రోగులకు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన లో భరోసా పెన్షన్లు అందిస్తూ పేద బడుగు బలహీన వర్గాల అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటవ తేది నె ఈ కార్యక్రమం పూర్తి స్థాయి లో అమలు చేసి అందరికి భరోసా ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. దేశానికే ఆదర్శం గా ముఖ్య మంత్రి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి కార్యక్రమం తో ప్రజల హృదయాలలో గెలుచుకొన్నారని కితాబు నిచ్చారు. ఇందులో భాగంగా మదనపల్లి ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా ఉదయం చిలకవారివల్ల పల్లి నుండి ప్రారంభించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం మిట్టపల్లి, సి టి యం -2, కొత్త వారి పల్లి - 2, దుబ్బిగాని



పల్లి, తురక పల్లి, తట్టి వారిపల్లి, మదనపల్లె మున్సిపాలిటీ రెడ్డప్ప నాయుడుకాలనీ, గొల్ల పల్లి, ఎస్ బి ఐ కాలనీ, సొసైటీకాలనీ, గాంధీ పురం, నక్కల దిన్నె, నెమలి నగర్,బసిని కొండ, రామాచార్ల పల్లి, నిమ్మనపల్లి మండలం లో రెడ్డి వారి పల్లి, వడ్డి పల్లి, కొత్త ఇండ్లు, కొత్త పల్లి దాదే నాయిని తాండ,పెంచు పాడు, బొమ్మన చెరువు, రామసముద్రం మండలం లో చెంబకూరు, అరికెల,మాలేనత్తం, మినికి,చొక్కావాండ్ల పల్లి, వూలపాడు, ఎలవ నెల్లూరు ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మతోన్మాది "మోడీ" కి"బాబు" మద్దతు ఉపసంహరించుకోవాలి

### -ఎన్డీఏ ప్రభుత్వం,టిడిపి పై ఆధారపడి ఉన్నా కేంద్రం నుండి నిధులు రాబట్టలేకున్నారు.
### -గత ప్రభుత్వ కబ్జాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.
### -పేదల కాలనీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి.
### -సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.






కడప, చిన్న చౌక్, అక్టోబరు -01-(తరణం విలేఖరి)- అక్టోబర్ 1వ తేదీ బద్వేలు పట్టణం, సుందరయ్య కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీపిఎం అఖిల భారత కార్యదర్శి "సీతారాం ఏచూరి సంస్మరణ సభ" ఎం.చిన్ని అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేడు దేశంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డిఏ కేంద్ర ప్రభుత్వానికి (మతోన్మాది నరేంద్ర మోడీ కి)సొంత బలం లేక టిడిపి బలంపై ఆధారపడి ప్రభుత్వం నడుస్తున్నదని గుర్తుచేశారు. రాష్ట్ర విభజనచట్టం హామీలు ఏఒక్కటి అమలు చేయని నరేంద్ర మోడీ బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి బాబు మద్దతు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి పై ఆధారపడి ఉన్న బిజెపి ప్రభుత్వంనుండి రాష్ట్ర అభివృద్ధికి, రాజధాని , పోలవరంల, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణాలకు నిధులు రాబట్టలేని టిడిపి ఎందుకు మద్దతు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు చంద్రబాబు రాష్ట్రంలో గత ప్రభుత్వం ఎన్నో భూకబ్జాలు చేసిందని బహిరంగ సభల్లో చెప్పారని 100 రోజులు గడిచిపోయినప్పటికి టిడిపి ప్రభుత్వం ఇప్పటివరకు కబ్జాలపై శ్వేత పత్రం విడుదల చేయలేదని వారు విమర్శించారు. పట్టణంలోని సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, జ్యోతిబాసు కాలనీలలో నిరుపేదలు జీవిస్తున్నారని వారికి కనీసం మౌలిక సౌకర్యాలు కల్పించడంలో స్థానిక ప్రభుత్వ ప్రజాప్రతినిధులు విఫల మయ్యారని వారు గుర్తు చేశారు. ఈ సభలో సిపిఎం బద్వేలు పట్టణ కార్యదర్శి కె.శ్రీనివాసులు, మోక్షమ్మ, కైరున్ , బాలమ్మ, బాలయ్య, మస్తాన్ బి, ఫాతిమా, శివకుమార్, షరీఫు, ఆది లక్ష్మమ్మ, ఆదిల్, నాగలక్ష్మి, హరి, ఫాతిమా బీబీ, కొండయ్య, సుందరయ్య కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్ లు విద్యార్తునిలకు అన్యాయం చేస్తున్నారు

### -పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.

కడప, చిన్న చౌక్- అక్టోబరు -01-(తరణం విలేఖరి)- రాయచోటి పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నటువంటి గెస్ట్ లెక్చరర్ లు విద్యార్థులకు సరిగ్గా బోధన చేయకుండా ఇతర ప్రైవేట్ జూనియర్ కళాశాలలలో పనిచేస్తూ ప్రభుత్వాన్ని మోసంచేస్తున్నారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ.. రాయచోటి పట్టణంలోఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలకు బోధన చేస్తున్న జువాలజీ,బోటనీ తదితర గెస్ట్ లెక్చరర్ లు ప్రతి రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోనే బోధన చేయవలసి ఉండగా మధ్యలో పట్టణంలోని ఇతర ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలలలో పనిచేస్తున్నారని తెలిపారు.ఇలా చేయడంవల్ల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ విషయమై ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్




శంకరయ్య గెస్ట్ లెక్చరర్ లకు సహకరించడం సరైనది కాదన్నారు. కావున ఇంటర్ శాఖ అధికారులు స్పందించి కేవలం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోనే బోధించేటట్లు గెస్ట్ లెక్చరర్ ల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు..ఈ కార్యక్రమంలో పిడియస్ యు రాయచోటి పట్టణ నాయకులు సాదిక్, మసూద్, మౌలాలి, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ఇష్టానుసారంగా నిందారోపణలు చేయడం తగదు

### -బొజ్జ తిరుమలేష్,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు.

కడప, చిన్న చౌక్, అక్టోబరు-01-(తరణం విలేఖరి)- కడపలో వైసిపి జిల్లా అధ్యక్షుడు మరియు నాయకులు కూటమి ప్రభుత్వంపై ప్రతినిత్యం అదేపనిగా నిందాఆరోపణలు చేయడం సిగ్గుచేటని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ వారి పసలేని ఆరోపణలను ఖండించారు. డైవర్షన్ పాలిటిక్స్ ఏ పార్టీ గత ఐదు సంవత్సరాలు చేసిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు సి బి ఐ తో ఏ విధంగా కడప నుండి కర్నూల్ వరకు డ్రామాలు ఆడారో తెలుగు ప్రజలు చూశారన్నారు.డైవర్షన్ పాలిటిక్స్ వైకాపా కు వెన్నతో పెట్టిన విద్య లాంటిదని,పవిత్రమైన లడ్డూను అపవిత్రం చేసి పట్టుబడి దిక్కుతోచని స్థితిలో ఈ విధంగా ఇతరులపై అభాండాలు వేయడం సబబుకాదన్నారు. అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వక అడ్డగోలుగా మాట్లాడటం వైకాపా నాయకుల విజ్ఞతకే



వదిలేశామన్నారు.మాంసాహారుల చెమటలో గుర్గంధం ఉంటుందని అర్ధరహితంగా మాట్లాడటం సిగ్గుచేటని,ప్రజలకు సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతిపక్షపాత్ర పోషిస్తే మంచిదని, లేకుంటే వైకాపాను ప్రజలే నామరూపాలు లేకుండా చేస్తారని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ అనిబిసెంట్ 178వ జయంతి

మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఘనంగా డాక్టర్ అనిబిసెంట్ 178వ జయంతి ని కళాశాల పూర్వ విద్యార్థుల ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఆమె పుట్టినరోజు ను పురస్కరించుకొని స్థానిక బిసెంట్ సర్కిల్ నందు ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శత సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన బీటీ కళాశాల ను స్థాపించిన డాక్టర్. అనిబిసెంట్ జయంతి నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఆమె ఆశయాలను గుర్తుచేసుకొని కళాశాల ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంతో మంది మేధావులు, ప్రముఖులు బీటీ కళాశాలలో విద్యను అభ్యసించి దేశ నలుమూలల ఉన్నత పదవులను అలంకరించడం జరిగిందని గుర్తు చేశారు. అలాంటి కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉజ్వల



భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ రవి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వేణు గోపాల్, డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి, సుబ్రహ్మణ్యం,ఫణికర్ రెడ్డి, బోర్ వెల్ సుధాకర్, సాయి, శివ , మల్లికార్జున, గిరిధర్ రావు, నాగేంద్ర లు పాల్గొన్నారు.

# ఏ.పి. ఏ. ఏ. ఆర్ .ఫామ్ స్టూడెంట్ ఐ. డి అవగాహన సదస్సు

## ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప అక్టోబర్ 1 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప నగరంలోని ఆర్ .ఐ. ఓ ఆఫీస్ నందు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టరీ గురించి అన్ని జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ లకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ కృత్తిక శుక్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కాలేజీ ప్రిన్సిపల్ లకు మరియు కరస్పాండెంట్లకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీ వివిధ కళాశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్లు అడిగిన సమస్యలకు పరిష్కార మార్గాలను తెలియజేశారు అదేవిధంగా దసరా సెలవులను అక్టోబర్3 నుంచి 13 వ తారీకు వరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ ఆదేశానుసారము జిల్లాలో సెలవు దినాలలో ఎలాంటి క్లాసులు నిర్వహించ వద్దని , నిర్వహించ బడితే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ రూల్స్ ప్రకారము కళాశాలకు కఠిన చర్యలు తీసుకోబడుతుందని సమావేశంలో ప్రిన్సిపల్ లకు కరస్పాండెంట్లకు ఆర్ఐవో బండి వెంకటసుబ్బయ్య తెలియజేయడం జరిగినది ఈ సమావేశంలో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# క మలాపురం మండలం లో పొలంబడి




కమలాపురం, అక్టోబర్ 1(తరణం విలేఖరి)మంగళవారము కమలాపురం మండలం లో టీ చదివిరాళ్ల, రామచంద్రాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మినుము పంట వేసిన రైతుల పొలాలను సందర్శించి పంటలను రక్షించుకోవడానికి తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగినట్లు తెలిపారు

# డ్రైవరు చాకచక్యంతో .తప్పిన ప్రమాదం




కమలాపురం, అక్టోబర్ 1(తరణం విలేఖరి)కమలాపురం పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్ చాకచక్రంతో ప్రమాదం తప్పింది.మండల పరిధిలోని జంగంపల్లి సమీపంలో ఈరోజు బస్సు అదుపుతప్పడంతో డ్రైవర్ చాకచక్యంగా సమీపంలోని చెట్టుకు తగిలించాడు. దీంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగాడు. ఈ సంఘటనలో డ్రైవర్ స్టీరింగ్ మధ్యలో ఇరుక్కోవడంతో అగ్నిమాపక సిబ్బంది పోలీసులు జెసిపి సాయంతో కలిసి డ్రైవర్ ను సురక్షితంగా బయటకు తీశారు. ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

# మిట్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గిరిధర్ కు డాక్టరేట్



మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అంగళ్ళు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కె. గిరిధర్ కు తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి పీహెచ్డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఎనాలిసిస్ అఫ్ ఇంప్రూవ్డ్ మోడల్స్ ఫర్ ఎనర్జీ ఎఫిసియెంట్ రౌటింగ్ ఇన్ వానిటీ యూసింగ్ హైబ్రిడ్ మేతహేరిస్టిక్ ఆప్టిమైజషన్ అల్గోరిథమ్స్ పై అక్కడే పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్బు అనంత్. సి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన వివరించారు. కె. గిరిధర్ ను కరెస్పాండంట్ డాక్టర్ యన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ దినేష్ లు అభినందనలు తెలియజేశారు.

# పెన్షన్ పెంపుతో పించనుదారుల ముఖాలలో ఆనందం

## పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం అక్టోబర్ 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు పెంచటంతో పించనుదారుల ముఖాలలో ఆనందం వ్యక్తం అవుతోందని పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు.బొగ్గిడివారిపల్లి పంచాయతీ గంగానగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారన్నారు.వరద భీభత్సంతో అతలాకుతలమైన ప్రాంతాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుడిగాలి పర్యటన చేసి బాధితులకు అండగా నిలబడి నేనున్నానంటూ భరోసా ఇచ్చి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ చర్యలు చేపట్టారు. ఆయన మీద నమ్మకంతో రాష్ట్రంలో ఉన్న ప్రజలు ప్రజా ప్రతినిధులు వేలకోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారన్నారు గతంలో వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విపత్తులో ఏదైనా జరిగితే అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి ఎవరు ముందుకు రాలేదని చంద్రబాబు నాయుడు పరిపాలన పై ఒక నమ్మకంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటుగా ఉన్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ఉద్యోగులచే అర్హులైన వారందరికీ పింఛన్ ఇవ్వడం మా ప్రభుత్వానికి దక్కుతుందని అలాగే ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వాములు కావడం శుభ పరిమాణం అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా ఒకటో తేదీన వారి అకౌంట్లో జమ చేశారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుజాత, టిడిపి రాజంపేట అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, నాయకులు కాడే చెంచయ్య నాయుడు,ఓబులేసు,బాలకృష్ణ,బొగ్గిడివారిపల్లి సర్పంచ్ ప్రతినిధి పులి బాల ఓబయ్య,గాలి పెద్ద సుబ్బయ్య, ఆకుల వెంకటరమణ,జనసేన నాయకులు పుత్తా రాజు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు పంపిణీ




రాజంపేట.అక్టోబర్ 1(తరణం ప్రతినిధి) మండల స్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలను మంగళవారం పట్టణ కేంద్రంలోని నూనె వారి పల్లి రోడ్డులో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయి రెయిన్బో హైస్కూల్ లో కరస్పాండెంట్ గురజాల రెడ్డయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్బూరి ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 25వ తేదీన పాఠశాల స్థాయిలో జరిగిన పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి మండల స్థాయి పరీక్షను నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీ సాయి విద్యాలయ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా అక్షర హై స్కూల్, శ్రీ షిరిడి సాయి రెయిన్బో స్కూల్ విద్యార్థులు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారన్నారు.విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్‌లో పోటీ పరీలపై భయం ఉండదని తెలిపారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపే డీజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ప్రారంభం



మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం కదిరి రోడ్డు టిప్పు సుల్తాన్ గ్రౌండ్లో దేశంలోనే అతి పెద్ద ఎగ్జిబిషన్లలో ఒక్కటిగా పేరొందిన డీజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ప్రారంభానికి ముస్తాబైంది. బెంగళూరు, బొంబాయి, పూనే తదితర నగరాలతో పాటు తెలుగు రాష్ట్రాలలోని పలుచోట్ల ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా ఈ ఎగ్జిబిషన్ ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మదనపల్లె ప్రజలను ఆహ్లాదపరిచే విధంగా గతంలో ఎప్పుడు చూడని విదంగా ఎగ్జిబిషన్లో వింతలు, విశేషాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీక్షించే వారిని ఆనందపరిచే ఎన్నో రకాల వస్తువులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్లో ఆకట్టుకునే విధంగా యూరోపియన్ సిటీ, ఈజిప్టు, గ్రీస్, బ్రిటన్, రష్యన్ రాచరికపు మ్యూజియం ఏర్పాటు చేశారు. 40 రకాల అమ్యూజమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. సౌత్ ఇండియాలోనే పెద్దదైన 26 బకెట్లు కలిగిన జాయింట్ వీల్ పిల్లలు, పెద్దలను ఆకట్టు కుంటుంది. 30 అడుగుల లోతైన బావిలో వంద కిలోమీటర్ల స్పీడ్‌తో ఒకే సారి రెండు కార్లు, రెండు మోటార్ సైకిల్స్ డ్రైవింగ్ విన్యాసం అద్భుతంగా ఉంటుంది. జంబో సైజ్ టోరా ఆకట్టుకునే విధంగా ఉంటుంది. పిల్లల కోసం 3 రకాలైన మిని ట్రైన్, వాటర్ బోట్స్, డ్రాగన్ ట్రెయిన్ ను విడిచి వెళ్ళరు. భారతదేశంలోని అన్ని రకాల చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకాలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తాయని వెల్లడించారు. రుచికర మైన వివిధ రకాల తినుబండారాలు 200 వెరైటీలలో లభిస్తాయి. విశాలమైన పార్కింగ్ సదుపాయం వున్న డీజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరూ సందర్శించాలని కోరారు. పిల్లలతో పాటు పెద్దలు ఎగ్జిబిషన్ ను సందర్శించడం వలన ఎంతో సంతోషంగా గడిపేందుకు వీలుంటుందని తెలిపారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రిమండిపల్లి





అన్నమయ్య అక్టోబర్ 1 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి విశ్వనాథ్ , ఆలయ ఈవో డివి రమణారెడ్డి దేవస్థాన అర్చకులు ' సిబ్బంది ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయం ప్రకారం జిల్లా దేవాదాయ అధికారి, ఆలయ ఈవో, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్ఛారణలతో మంత్రివర్యులను ఆలయంలోకి తీసుకెళ్లారు. తొలుత ఆలయంలో పరివార దేవతలను మంత్రి దర్శించుకున్నారు. పిదప శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుభిక్షంగా

ఉండాలని... అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి, ఆలయ ఈఓ ఆలయ విశిష్టతను వివరించి, మంత్రిగారికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆలయంలో అర్చకులు, సిబ్బంది తమ రెగ్యులరైజేషన్ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో ఉన్న ఆలయాలలో ధూప దీప నైవేద్యం, శ్రీవాణి ట్రస్టు నిధుల కింద ఉన్న దేవాలయ వివరాలు, సర్వ శ్రేయోనిధి ద్వారా జరిగే అభివృద్ధి పనులు, దేవాలయాల ఆస్తులు, వాటి స్థితిగతుల వివరాలను జిల్లా దేవాదాయ శాఖ అధికారి వివరించారు. శ్రీ వీరభద్ర స్వామి గుడి ఎదురుగా ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఇబ్బందులు, సమస్యలు ఏర్పడుతున్నట్లు ఆలయ ఈఓ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి డివి రమణారెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అని ఆలయ కార్యనిర్వాహణాధికారి డివి రమణారెడ్డి తెలియజేశారు.

# బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి

### . రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి, అక్టోబర్ 01(తరణం ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను బలోపేతం చేసి రాజ్యాధికారం దిశగా ఉద్యమించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శేరిలింగం పల్లి నియోజకవర్గంలోని నేతాజీనగర్ గుల్మొహర్ పార్క్ లో బీసీ ఐక్యసంఘం నూతన కమిటీ ఎన్నిక, కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శేరిలింగంప ల్లి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల జాబితాను బీసీ సంఘాల నేతలు - మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను గ్రామీణ స్థాయి నుంచి మండల, మున్సిపాల్, రాష్ట్రస్థాయి వరకు సుమారు 3వేల 300 సంఘాలను ఏర్పాటు చేసి, బీసీ మహాసభను బలోపేతం చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘ నియమ, నిబంధనలకు కట్టుబడి సభ్యులు, అభిమానులు కాలనీ అభివృద్ధికి అదే రకంగా ఐక్యమత్యంతో సంఘటిత సమన్వయంతో కలిసిమెలిసి - పనిచేయాలని కోరారు. జీహెచ్ ఎంసీలో కూడా బీసీ ఐక్యవేది కలను విస్తరించి రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే స్థానాలను అధికంగా గెలిచి బీసీని సీఎం ని చేయటమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక ఎన్నికలలో బీసీలకు పక్కాగా రిజర్వేషన్లను అమలు జరిగాలని, అదే విధంగా జనగణన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు అర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ సభ్యులు యాదగిరి, సైదులు, రమేశ్, శివాజీ, సాయికుమార్, వెంకన్న, నరేందర్ గౌడ్, నోముల శ్రీకాంత్ గౌడ్, సుధాకర్, మహేశ్, సత్యం, సాయి, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.నేతాజీనగర్ కాలనీ నూతన కమిటి ఎన్నికతెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక నేతాజీనగర్ కాలనీ కమిటీని ఎన్నిక జరిగింది. నేతాజీనగర్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులుగా యాదగిరి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షు లుగా బి.సైదులు, సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, ఆర్గనైజింగ్ శెక్రటరీగా డి. రమేశ్, ఉప కార్యదర్శిగా ఎన్.నర్సింహా, కోశాధి కారిగా జి. లింగయ్య, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా టి.సాయికుమార్, వి.వెంకన్న, శివాజీలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు బీసీ కండువాలతో సత్కరించి న బీసీ ఐక్యవేదిక నేతలు భేరాంచందర్యాదవ్, ఆర్కే సా యన్నలు నూతన కార్యవర్గ సభ్యులతో పదవిప్రమాణ స్వీకరాం చేయించారు.

# బాధితులకు నష్టపరిహారం అందజేసిన..ఎమ్మెల్యే జిఎంఆర్



పఠాన్ చేరు, అక్టోబర్ 01 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ ఉద్యోగి సాయి కుమార్ మృతి చెందారు. ఆయన కుటుంబాని కి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలుస్తూ విద్యుత్ శాఖ తరపున మంజూరైన ఐదు లక్షల నష్టపరిహారాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం గుమ్మడిదల మండలంలోని అన్నారం, జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గూడెం గ్రామాలలో ఇద్దరు రైతులకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెందగా పాడి పశువుల రైతులకు అండగా నిలుస్తూ 40 వేల రూపాయల చొప్పున 80 వేల రూపాయల నష్టపరిహారాన్ని బాధిత రైతులకు అందజేశారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, విద్యుత్ శాఖ అధికారులు, బాధిత కుటుంబీకులు, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా కి ఊరెళ్తున్నారా.. జరభద్రం

### మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



(మెదక్ జిల్లా) అక్టోబర్ 01 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోమెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది తమ సొంత గ్రామాలకు కానీ ఇతర గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు. దసరా పండుగ దృష్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళా గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీ లాక్ వేయాలి. ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు ఇండ్లలోనుండి బయలు దేరెముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్కుట్ కాకుండా జాగ్రతలు పాటించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధి లోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.అలాగే వాహన ప్రయాణాలు చేస్తారు కాబట్టి జాగ్రతలు పాటించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకొని సంతోష కరంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పి గారు తెలిపినారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోష కరమైన పండుగ ను ముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పి తెలిపినారు.

# మహేందర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆయనను సన్మానించినగచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్

### .కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్ల లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి పదవీ వీరమన సభ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో భాగంగా మహేందర్ రెడ్డిని షాలువాతో సత్కరించిన సాయిబాబా. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రామస్వామి యాదవ్, దూబే రవీంద్ర ప్రసాద్, మాజీ ఎంఈఓ వెంకటయ్య, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు శివ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో స్వచ్ఛ భారత్ అభియాన్ విద్యార్థులు, వాలంటీర్లను ఉత్సాహ పరుస్తూస్వయంగా పాల్గొన్న..గీతం ఉన్నతాధికారులు




పఠాన్ చేరు, అక్టోబర్ 01(తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రారంలో గల గీతం డీమ్డ్ యూనివర్సిటీ లో స్వచ్ఛ భారత్ మన దేశ ప్రధాని దార్శనికత, స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత (ఫోర్ ఎస్) ప్రచారానికి అనుగుణంగా, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో స్వచ్ఛ భారత్ అభియాన్ ను మంగళవారం చేపట్టింది. స్వచ్ఛ భారత్ మిషన్ పదో వార్షికోత్సవ వేడుకలలో భాగంగా సెప్టెంబర్ 17న దేశవ్యాప్తంగా ప్రారంభ మైన ఈ కార్యక్రమం అక్టోబర్ 02న మహాత్మా గాంధీ జయంతితో ముగుస్తుంది. దీనిని పురస్కరించుకుని గీతం ఆతిథ్య (హాస్పిటాలిటీ) విభాగం నేత%-%త్వంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛతా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇది విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ కేవలం పరిశుభ్రత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన గౌరవాన్ని మనం పెంపొందించు కోవడమేనన్నారు. పరిశుభ్రత ప్రతిజ్ఞ తరువాత గీతం ప్రాంగణం పరిసరాల్లోని రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరిచారు. తమ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రదేశాలను శుభ్రంగా ఉంచడమే గాక ప్రజల భాగస్వామ్యం, వారికి దీనిపై అవగాహన కల్పించడం, శుభ్రతను పెద్దయెత్తున చేపట్టడం, పారిశుధ్య కార్మికుల సంక్షేమం వంటి విస్తత లక్ష్యాలకు ఇది దోహదపడింది అనడంలో అతిశయోక్తి లేదు. కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్ర కుమార్, వాలంటీర్లు, విద్యార్థుల, తదితరులు ఈ సామాజిక ప్రయత్నాన్ని ప్రశంసించారు. స్వచ్ఛత, శుభ్రతలో విద్యార్థుల సహకారం ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం ప్రాముఖ్యతను బలోపేతం చేయడమే గాక, సామాజిక బాధ్యత, జాతీయ ప్రచారాలలో చురుకైన సమాజ ప్రమేయం పట్ల గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

# బాసర సరస్వతి దేవి ఆలయ కార్యక్రమాలకు ఎస్పీ జానకి షర్మిలకు ఆహ్వానం ఆశీర్వాదం



నిర్మల్ అక్టోబర్ 1(తరణం బ్యూరో ) చదువుల తల్లి జ్ఞాన సరస్వతి బాసర దేవాలయ శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలకు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలను ఆలయ కమిటీ ఈవో అర్చకులు సాదరంగా ఆహ్వానించారు ఎస్పీ కార్యాలయంలో సోమవారం కలిసి అక్టోబర్ 9న జరిగే అక్షరాభ్యాస 12న జరిగే అమ్మవారి రథొత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో విజయ రామారావు ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ వేద పండితులు సంజయ్ స్వయంగా విచ్చేసి ఎస్పీజానకి షర్మిల ను సత్కరించి అమ్మవారి మెమొంటో ఇచ్చి ఆశీర్వదించారు

# ఖానాపూర్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న వివిధ పాఠశాల కళాశాలల విద్యార్థులు




ఖానాపూర్ అక్టోబర్ 1(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో మహిళలకు అత్యంత ఇష్టమైన బతుకమ్మ పండుగ వేడుకలు ముందస్తుగా పట్టణంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థినిలచే ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ మేరకు గత మూడు రోజులుగా పాఠశాలలలో బతుకమ్మను తీరక్క పూలతో అలంకరించి సాంప్రదాయ సిద్ధంగా పూజలు నిర్వహించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఘనంగా పురవీధుల్లో డీజే తో పాటు సంప్రదాయ పాటల్ని పాడుతూ బతుకమ్మ వేడుకలు జరుపుకొని గోదావరి నదిలో నిమజ్జనం చేస్తున్నారు అమావాస్య ముకేగానే దేవీ శరన్నవరాత్రులు బతుకమ్మ ఉత్సవాలు ఓటు వెనుక ఒకటి రావడంతో ప్రజల్లోనూ మహిళల్లోనూ ఆనందం చోటుచేసుకుంది భక్తి శ్రద్ధలు చాటుకొని దేవీ నవరాత్రులు బతుకమ్మ ఆటలు అనంతరం ఘనంగా దసరా పండుగను ఎక్కడెక్కడో ఉన్న కుటుంబాలన్నీ ఏకంగా చేరి జరుపుకుంటారు ముందస్తు బతకమ్మ వేడుకలు లిటిల్ ఫ్లవర్ స్కూల్ విజేత ఏ ఆర్ ఎస్ కృష్ణవేణి ఏషియన్ తదితర పాఠశాల కళాశాలలో యజమాన్యం ఘనంగా నిర్వహించారు

# పలు గ్రామాల్లో స్వచ్ఛతహి కార్యక్రమాలు

### ఎంపీ ఓ రత్నాకర్ రావు



ఖానాపూర్ అక్టోబర్ 1(తరణం బ్యూరో ) ఖానాపూర్ మండలంలోని పలు గ్రామపంచాయతీలో స్వచ్ఛతహి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో దిలావర్పూర్ బావా పూర్ కొత్తపేట గ్రామాల్లో పారిశుద్ధంతోపాటు ప్రజల ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొని మొక్కలు నాటడం పంచాయతీ రికార్డుల తనిఖీ తదితర కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆశ వర్కర్ అంగన్వాడి ఆరోగ్య కార్యకర్త పోలీస్ తదితరులు పాల్గొన్నారు

02.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/1/2024 6:53 PM Page 6



# పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

## ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యం. పర్వత్ రెడ్డి



ఖానాపూర్అక్టోబర్ 1(తరణం బ్యూరో )ఈ కుబేర్ యందు పెండింగ్ లో ఉన్న వివిధ రకాల సప్లమెంటరీ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యం. పర్వత్ రెడ్డి అన్నారు.సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... త్వరలోనే సర్వీసు రూల్స్ సాధించి, ఎంఈఓ, డిప్యూటీ ఈవో, డైట్ జూనియర్ లెక్చరర్ పదోన్నతులు ఇప్పించుటకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. 317 జీవో పైన నియమించిన కేబినెట్ సబ్ కమిటీ ద్వారా త్వరితగతిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయడానికి కృషి చేస్తామన్నారు. 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఎస్జీటీ ఉపాధ్యాయులందరికి పదోన్నతులు ఇప్పించడానికి కృషి చేస్తామన్నారు. కెజిబివిలలో పనిచేస్తున్న మహిళా సీఆర్టీ ఉపాధ్యాయులకు అన్ని రకాల సెలవులతో పాటు, మినిమం టైం స్కేల్ మంజూరికై ఇది వరకే ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామన్నారు.పే రివిజన్ కమిటీ తన నివేదికను పూర్తి చేసి ప్రభుత్వానికి వెంటనే అందించాలని కోరారు. పెండింగులో ఉన్న నాలుగు డిఎ లు, సిపియస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లుగా ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్, నాయకులు వాల్గోట్ శ్రీనివాస్, భీమలింగం, గంగాధర్, మంత్రరాజం శ్యామ్ కృష్ణ ప్రసాద్, కిష్టయ్య, యం. శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చాలువతో సత్కరించారు

# దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్తున్నారా

## దొంగతనాల నివారణకు సైబరాబాద్ పోలీస్ ల ముఖ్య సూచనలు..సిపి అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01(తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి, దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ లలో భద్రపర్చుకోండి లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. సెలవులలో బయటకు వెళుతున్నప్పుడు సెక్యూరిటి అలారం, మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచింది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళము అమర్చు కునడం మంచిది. తాళము వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీ యొక్క స్థానిక పోలీసు స్టేషన్ లో సమాచారము ఇవ్వండి.మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణ లోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి, మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వేయడం మంచిది.నమ్మకమైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటి గార్డు లుగా నియమించుకోండి.మీ ఇంట్లో అమర్చిన సిసి కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి. వాటిని కూడా గమనించి దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించం డి. మెయిన్ డోర్ కి తాళం కప్ప వేసినప్పటికి అవి కనిపించ కుండా కర్టెన్స్ తో కవర్ చేయడం మంచిది. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది, మీ ఇంటి దగ్గర మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిది, మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు, ఇంటిలోపల సిసి కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఉంచండి, అల్మరా, కప్ బోర్డ్స్ కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు దిండ్ల క్రింద, అల్మరా పైన, డ్రెస్సింగ్ టేబుల్ లో, కప్ బోర్డ్స్ లో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచడం చిది, బంగారు ఆభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రతలు తీసుకోండి, సోషల్ మిడియా లో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు, కాలనీలలో దొంగతనాల నివారకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి, మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9490617100 కు లేదా మా వాట్సాప్ నెంబర్ 9490617444 ను సంప్రదించండి.

# నేతాజీనగర్ కాలనీ లో నవరాత్రుల పూజలు ఘనంగా ప్రారంభం

## ఆలయ కమిటీ అధ్యక్షులు..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నేతాజీనగర్ కాలనీలో శ్రీ భగవత్ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవార్లకి దసరా నవరాత్రుల పూజలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కమిటీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. భక్తులు ఈ దసరా సందర్భంగా నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకొని పూజలు ఘనంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణ కటాక్షం పొందాలని కోరుతున్నాము అని అన్నారు. ఈ ఆలయంలో పంతులు

ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు అర్చకులు పూజారి సంతోష్ శర్మ గుడి పూజారి అందుబాటులో

ఉంటారు. వారి ఫోన్ నెంబర్ 7013452644 దసరా నవరాత్రులు సందర్భంగా శ్రీ భగవత్ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు

ఉంటయి కాబట్టి భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందగలరని కోరుతున్నాము అని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలియజేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8978999896ఆలయ కమిటీ సభ్యులు: రాఘవేంద్ర శర్మ, రాయుడు, మణికంఠ, కే నరసింహ యాదవ్, బుచ్చయ్య యాదవ్, సుభాష్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, సత్యమ్మ, పుష్ప రెడ్డి, రాధా రాణి రెడ్డి, జయ రెడ్డి, అంజిరెడ్డి, చిట్టెమ్మ లాల్ రెడ్డి, అన్నదొర, బాలరాజ్ నాయక్, సౌజన్య, శారద, రవి నాయక్, వెంకటేష్ ముదిరాజ్, భవాని గణేష్, కుమార్ నాయక్, ధన శేఖర్ నాయక్, బాలాజీ నాయక్, వెంకన్న, కే రాము యాదవ్, బాలరాజు ముదిరాజ్, అంకంరావు మేస్త్రి, పెద్ద శ్రీనివాస్ మేస్త్రి, శ్రీకాంత్, నరేందర్ నాయక్, రవి మేస్త్రి, అశోక్ నాయక్, సురేష్ నాయక్, మార్వాడి శంకర్, గ్యాస్ వేణు, శ్రీకాంత్ రెడ్డి, వాసు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, భేరి శ్రీనివాస్ యాదవ్, లవణా చారి, యాదగిరి సాగర్, సంజీవ, దయాకర్ సాగర్, యాదగిరి యాదవ్, గిరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఉత్తమ సేవలకు జాతీయ పురస్కారం

## .ఎన్జీవో సంస్థ




పఠాన్ చేరు, అక్టోబర్ 01 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామా మైక్యూజ్స్ చెందిన రమేష్ ముదిరాజ్ సామాజిక సేవలను గుర్తించిన స్ఫూర్తి ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భారతీయ స్ఫూ ర్తిసేవరత్న జాతీయ పురస్కా రాన్ని సోమవారం నగరంలోని సరస్వతి ఆడిటోరియంలో సామాజిక సంఘ సేవకులను గుర్తించి అవార్డులను అందజేశారు. ఈ క్రమంలో రమేష్ ముదిరాజ్ సేవలను గుర్తించిన నిర్వాహకులు భారతీయ స్ఫూర్తి సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు. తనకు అవార్డును అందజేసిన ఎన్జీవో సంస్థ నిర్వాహకులకు రమేష్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నిర్మల్ జిల్లాలా నలుగురు మహిళలు ముఖ్య అధికారులే



నిర్మల్ అక్టోబర్ 1(మంత్రరాజ0 దేవేందర్ తరణం బ్యూరో ) మహిళలు అన్ని రంగాల్లోఅగ్రరాజ్యం అన్న పెద్దల మాట నిజమైంది నిర్మల్ జిల్లా కేంద్రంలోనలుగురు మహిళాలు జిల్లాకుముఖ్య అధికారులు కావడం విశేషం గత కొన్నాళ్లుగా జిల్లా కలెక్టర్గా అభిలాష అభినవ్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ ) గా డాక్టర్ జి జానకి షర్మిల జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన అభివృద్ధి సంస్థ అధికారిగా విజయలక్ష్మి విధులు నిర్వహిస్తుండగా ఈ సోమవారం కొత్తగా మరో జిల్లా ట్రెజరీ అధికారిని గా ఎస్ సరోజ బాధ్యతలు స్వీకరించడంతో జిల్లాకు ముఖ్య అధికారులుగా4 మహిళలే అయ్యారు ముఖ్య శాఖలు వారికే కేటాయించడంతో జిల్లాలో గల సమస్యలు త్వరితగతిన సమన్వయంతో పనులు పూర్తవుతాయని పలువురు భావిస్తున్నారు ఇప్పటికే జిల్లా ఎస్పీ, కలెక్టర్లుగా విధులను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించి పరిపాలన వ్యవహారంలో శాంతిభద్రతలలో జిల్లాకు సముచితస్థానం ఏర్పడింది అలాగే డిఆర్డిఓ సైతం జిల్లాలో మహిళా సాదరికత ఘనంగా జరిగింది మరో ముఖ్య శాఖ ట్రెజరరీగా కూడా మహిళా అధికారిని రావడం శుభసూచకం అని పలువురు వ్యాఖ్యానించారు పరిపాలన, శాంతిభద్రతలు,పేదరిక నిర్మూలన, ఆర్థిక ట్రెజరీ పరిపాలన ముఖ్య విభాగాలన్నీ టికీ మహిళా అధికారత్వం వహించడం వల్ల పరస్పర సమన్వయంతో జిల్లా పరిపాలన సులువుగా చర్చించుకుని అభివృద్ధికి భాగస్వామ్యులుగా ఏకతాటిపై నిలుస్తారని పైరవీలకు పంతాలకు కుతంత్రాలకు భయం ఆందోళనలకు తావు లేకుండా పథకాలాన్ని ప్రజలకు నేరుగా చేరే విధంగా సాగిస్తారని నిర్మల్ జిల్లా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు

# సమాచారం ఇవ్వని అధికారులపై పోలీసు కేసు పెట్టవచ్చు

## -రాష్ట్ర సమాచార కమిషన్
## -సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు కామననురు శ్రీనివాసులురెడ్డి



కడప అక్టోబర్ 01 (తరణం విలేఖరి)ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన తరువాత మా దగ్గర ఇంతే సమాచారం ఉంది అంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని ఇస్తున్నారు. ఉద్యోగులు అలా లేదు అనే ముందు అట్టి ఫైళ్లు ఏమైయ్యాయి కనబడని ఫైళ్లు పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా? లేదా చేయకపోతే ఎందుకు చేయలేదు? అంత నిర్లక్ష్యంగాఎందుకు వ్యవహరించారు. ఉద్యోగ బాధ్యతల్లో తమ వంతు కర్తవ్యం నిర్వర్తిస్తున్నారా? లేదా? అలా పోలీసు కంప్లైంట్ ఇవ్వని అధికారి పై ఆర్టీఐ దరఖాస్తు దారుడు కేసులు పెట్టవచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం? ఫైళ్లు పోయినా చర్యలు లేవా? ఉంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు.?ఇకపై ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన సోదరీ, సోదరులారా! అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో సమాచారం వారి వద్ద లేదని భావించి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయం స్వయంగా సమాచార కమిషన్ వారు తెలిపారు అని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు కామననురు శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఇకపై ఆర్టీఐ కార్యకర్తలు గుర్తు ఉంచుకొని అట్టి అధికారులపై చర్యలు కొరకు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు.

# నార్సింగి మండల ప్రత్యేక సమావేశం

## మండల ప్రత్యేక అధికారి దామోదర్




(మెదక్ జిల్లా) అక్టోబర్ 01 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక సమావేశాన్ని మండల ప్రత్యేక అధికారి దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల సంబంధిత వివిధ శాఖల డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు ఎమ్మార్వో కరీం మాట్లాడుతూ డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పలు సూచనలు ఇచ్చారు జప్తి శివూనూర్ సెక్రెటరీ నాగరాజు వీధి దీపాల వీధి దీపాలు వేయాలంటే ఎల్సీ కంపల్సరీ అవసరం అన్నారు ఏపీవో రాజేశ్వర్ నేడు గాంధీ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వైరల్ ఫీవర్స్ తప్ప మిగతా సివియర్ వ్యాధులు ఏమి రికార్డు కాలేదు అన్నారు, అందుబాటులో ఉండి ఈ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షేక్ కరీం. ఎంపీడీవో ఆనంద్. ఎంపీఓ షేక్ సైద్ ఏపీవో రాజేశ్వర్. ఎంహెచ్ఓ రవికుమార్. వ్యవసాయ విస్తరణ అధికారులు విజృంభన. దివ్య. పలు గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

02.10 THARANAM_Thur-Tharanam 1-8.qxd 10/1/2024 6:53 PM Page 7



# మీ సేవలు చిరస్మరణీయం

## పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె. ప్రకాష్ బాబు



కడప అక్టోబర్ 1 (తరణం క్రైమ్ రిపోర్టర్) దాదాపు 35 సం.ల పాటు అంకిత భావంతో పోలీసు శాఖ కు అందించిన సేవలు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అదనపు ఎస్పీ(అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సెప్టెంబర్ నెలాఖరు న పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను అదనపు ఎస్.పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్.పి మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధత తో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐ టైటస్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.పదవీ విరమణ సన్మానం పొందిన పోలీసు అధికారులు:1. బి. ప్రదీప్ కుమార్, ఎస్.ఐ, డి.టి.ఆర్.బి, కడప 2. జె. శివశంకర్, ఏ.ఎస్.ఐ, ప్రొద్దుటూరు వన్ టౌన్ పి.ఎస్

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ప్రజా సంక్షేమమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు. మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం వేమిలేటికోట పంచాయతీలోని కొత్తపల్లి నందు,గుమ్మసముద్రం పంచాయతీ బుచ్చిరెడ్డి గారి పల్లి, బడిగుల వారిపల్లి లలో కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో ఎస్.ఎం.పర్వీన్ తాజ్ మాట్లాడుతూ ఇబ్బంది లేకుండా ఒకటవ తారీఖున పెన్షన్ అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమెతోపాటు స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసులు, ఎస్.రామప్ప,మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి.కుమార్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర,బూత్ ఇంచార్జ్ బండి.రమణ,జల్లా రామప్ప,మాజీ సర్పంచ్ కే.గోవిందు,కోదండరాం,పి.నారాయణస్వామి,జనసేన నాయకులు వెంకీ,బండి రవిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటలతో ఆరోగ్యం. మనోవికాసం

-చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-క్రీడా సదుపాయాలు కలగజేస్తాం

-రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





అన్నమయ్య అక్టోబర్ 1( తరణం బ్యూరో)విద్యార్థులకు ఆటలు ఆరోగ్యంతో పాటు మనో వికాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.మంగళవారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పరికరాల పంపిణీ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... పిల్లలకు నిత్యం కనీసం ఒక అరగంట నుంచి గంట పాటైన ఆటలు ఆడించాలన్నారు. ప్రస్తుతం ప్రతి పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం అలవడుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపి ఆరోగ్యంగా ఉండాలన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. రాయచోటిలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఇండోర్ గేమ్స్ సదుపాయాలను కల్పిస్తామన్నారు. క్రీడలలో ప్రతిభ చూపిన వారికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సంబేపల్లి నివాసి అయిన ఎన్ఆర్ఐ భూషణం శశివర్మ లక్ష రూపాయల విలువ గల క్రీడా వస్తువులను సంబేపల్లి పాఠశాలకు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. దాతలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా తాము పెరిగి పెద్దయిన తర్వాత సమాజం కోసం కొంచెం పాటుపడాలన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు పొందిన దేవప్రసాదరెడ్డిని శాలువతో సత్కరించారు. ఏకలవ్య ఫౌండేషన్, చెకుముకి, స్వర్ణాంధ్ర విజన్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ లు నాగేశ్వర నాయుడు, శశిధర్ రెడ్డి, గోపాల్, ఓబిసి మోర్చా డిస్టిక్ ప్రెసిడెంట్ రేపన శివప్రసాద్, ఎన్నారై భూషణ్ శశివర్మ, మాజీ జెడ్పిటిసి నరసారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండ భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి సుబ్బారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు రెడ్డి రాణి, రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ కు సన్మానం



రాజంపేట.అక్టోబర్ 1(తరణం ప్రతినిధి) రాజంపేట మండల పరిధిలోని కొండ్లోడ్లోపల్లి ఎంపియూపీ పాఠశాల నందు గత 4 సంవత్సరాలుగా పాఠశాల కమిటీ చైర్మన్ గా విశేష సేవలందించిన చౌడవరం నరసింహను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ మాట్లాడుతూ పాఠశాల కమిటీ చైర్మన్ గా చౌడవరం నరసింహ పాఠశాలకు ఎన్నో విధాలుగా తన సహాయ సహకారాలు అందజేశారన్నారు. గత 2 సంవత్సరాలలో నాడు-నేడు కార్యక్రమాలలో ప్రతి పనినీ తన సొంతపనిగా భావించి చిత్తశుద్ధితో పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. అంతటి నిబద్ధత, వినయ విధేయతలు కలిగి చైర్మన్ గా అతను చేసిన కృషిని కొనియాడుతూ పాఠశాల యాజమాన్యం ఆయనను సన్మానించుకోవడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘునాథ్, సుబ్బారెడ్డి, చాంద్ భాష, ప్రస్తుత పాఠశాల చైర్మెన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన యువశక్తి ఫౌండేషన్ సభ్యులు

## రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలింపు



మదనపల్లి అక్టోబర్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పట్టణంలోని యువశక్తి ఫౌండేషన్ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం కురబలకోట మండలం, సర్కారుతోపు వద్ద లారీ- ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ సంస్థ సభ్యులతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గాయపడ్డ వారిని 108,ఆటోల సహాయంతో జిల్లా సర్వజన బోధనాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా రెడ్డి గణేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు. గాయపడిన వారి ఆర్తనాదాలు తమను కలిచివేశాయన్నారు. వెంటనే గాయపడిన వారికి తమ సంస్థ సభ్యులు సహాయ, సహకారాలు అందించడం జరిగిందని, వారిని ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని ఆయన హితవు పలికారు. ఇందులో పౌండేషన్ సభ్యులు శశి,రమేష్, రూపేష్,మోక్షిత్,శివాజీ,ప్రణయ్,వినోద్ లు పాల్గొన్నారు.

# డా.హిమశేఖర్ కాలేజీ లో మహిళా రక్షణ చట్టాలపైన అవగాహనా సదస్సు




అనకాపల్లి.అక్టోబర్01,తరణం ప్రతినిధి స్థానిక అనకాపల్లి డా.హిమశేఖర్ జూనియర్ కాలేజీ నందు మహిళల భద్రత,రక్షణ చట్టాలు,సైబర్ నేరాలు కి సంబందించిన విషయాల పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనకాపల్లి మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.వి.వి. ఎస్.సిహెచ్ శేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థులని ఉద్దేశించి సమాజంలో ప్రస్తుత చట్టాల ప్రాముఖ్యత,డ్రైవింగ్ లైసెన్స్ గురించి,ప్రస్తుతమ్ మొబైల్ ఫోన్స్ యువత ఎక్కువగా వాడటం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి విద్యార్థులకి వివరించారు.మహిళ పోలీస్ స్టేషన్ ఏస్.ఐ పి.రాములమ్మ గారు మాట్లాడుతూ పొక్సో చట్టం గురించి,మానవతా విలువ లు గురించి వివరించారు,కళాశాల చైర్మన్ కె.సౌజన్య మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో చైతన్యం కలిగించవలసిన అవసరం నేడు ఎంత అయినా వుంది అని, నేడు యువత సోషల్ మీడియా ని అతిగా వాడటం వలన కాలాన్ని వృధా చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రిన్సిపల్ పి.సురేష్,అధ్యాపకులు నాగశివ,సురేష్,గోపి కృష్ణ, ప్రియాంక,సత్య,దివ్య అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## భారత ప్రభుత్వము, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ మరియు మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్టు సంయుక్తఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సిఐ, నగర కమిషనర్.






కమలాపురం, అక్టోబర్ 1(తరణం విలేకరి)స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కమలాపురంలోని వివేకానంద ఇంగ్లీషు మీడియం విద్యార్థులతో మంగళవారము కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని పోలీసుస్టేషను ,తాసిల్దార్ ఆఫీసు ,కోర్టు ఆవరణంలో పిచ్చి మొక్కలను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం సీఐ రోషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమలాపురం నగర పంచాయతి జగన్నాథం మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఎటువంటి జబ్బులు దరిచేరవని పరిసరాల పరిశుభ్రత ప్రతి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు.సీఐ రోషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా వారి వారి గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛభారత్ యొక్క ఆవశ్యకతను ప్రజలకు ప్రచారం చేసినప్పుడే మన జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా స్వచ్ఛ భారతదేశాన్ని మనమందరం త్వరలో చూడగలమని అన్నారు.అలాగే విద్యార్థులతో స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ , వంసత్ , సుబ్బరాయుడు ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డులు మంజూరు చేయాలి

## కలెక్టర్ ఆనంద్



నెల్లూరు అక్టోబర్ 1(తరణం బ్యూరో )జిల్లాలో మైక్రో ఇరిగేషన్ కింద సాధించవలసిన లక్ష్యాన్ని అందుకునేందుకు సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, స్వచ్ఛతా హి సేవ, మైక్రో ఇరిగేషన్ లక్ష్య సాధన, ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుల మంజూరు, 1వ ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ఉపాధిహామీ పనిదినాల పెంపు మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ కింద 10,500 హెక్టర్లు లక్ష్యంగా నిర్ణయించినందున, అందులో భాగంగా మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రాథమిక తనిఖీ నిర్వహించేందుకు అన్ని మండలాలకు షెడ్యూలు తయారు చేశామన్నారు. షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే రోజుల్లో వీఏవోలు, వీహెచ్వోలు విధిగా హాజరుకావాలన్నారు. ఆయా తేదీలలో ఎటువంటి సెలవులు పెట్టరాదని, గైర్హాజరు ను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రాథమిక సర్వే తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రీఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎంపిడివోలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్‌కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికెటు, అఫిడవిట్ తయారుచేసి దరఖాస్తు చేయించాలని, దీని వల్ల ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది, ఆయా కుటుంబాలు లబ్ది పొందుతాయన్నారు. అలాగే ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్స్ ను మొదటి తేదినే 95% కు పైగా పంపిణీ చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటరు జాబితాకు సంబంధించిన హౌస్ హోల్డ్ తనిఖీలను ఎన్నికల సంఘం నిర్ణయించిన షెడ్యూల్ మేరకు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కార్యక్రమంలో ప్రతివారం ఖచ్చితమైన పురోగతి ఉండాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని బ్యాంకు మేనేజర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి లింకు డాక్యుమెంట్లు ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. బ్యాంకు అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినందున ఎటువంటి తాత్సారానికి తావు లేకుండా రుణాలు మంజూరు చేయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కార్తిక్ , డి ఆర్ ఓ లవన్న, జడ్పి సిఇవో ఖాదర్ భాషా, ఎ పి యం ఐ పి పిడి శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్ పిడి వేణుగోపాల్ , ఐటిడిఎ పివో పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# ఖున్ కా రిష్తా ఆధ్వర్యంలో రక్తదానం

**-ముఖ్య అతిథిగా కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**-ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ యం.తారిఖ్ అలీ**



కడప అక్టోబర్ 01 ( తరణం విలేకరి) జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భముగా కడప నగరం కలెక్టర్ ఆఫీసులో మంగళవారం ఖున్ కా రిష్తా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసామని ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ యం.తారిఖ్ అలీ అన్నారు .సేవే గమ్యం అనే నినాదంతో ముందుకు సాగుతూ రక్తదాన శిబిరాలు చేబడుతున్న ఖున్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ కడప నగర కలెక్టర్ ఆఫీస్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్య అతిధిగా కడప జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పాల్గొని రక్తదాతలను సర్టిఫికెట్ ఇచ్చి ప్రోత్సహించారు. రక్తదానంతో ప్రాణాలను ఎలా రక్షించవచ్చనేది వివరించడం అందరిని స్పూర్తిదాయకం చేసింది,రోగులు ఈ రక్తదానం వల్ల లబ్ధి పొందుతారని,రక్తదానంలో యువకులు ముందుండాలని పేర్కొన్నారు, ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ యం.తారిఖ్ అలీ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం,వీరీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మున్ముందు ఇలాగే కొనసాగించాలని కోరారు, ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న రక్తదాన శిబిరం , అవగాహన కార్యక్రమంలో భాగ్యస్వాములు కావడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు.రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా కడప లో రక్తదానం చేసిన ఖూన్ కా రిష్తా సభ్యులు ఆపదలో ఉన్న రోగులకు ఆ రక్తం ఉపయోగపడటం సంతృప్తి కలుగజేస్తుంది అని శిబిరంలో 40 మంది ఖున్ కా రష్తా సభ్యులు రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు,రిమ్స్ బ్లడ్ బ్యాంక్ వారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం సేకరించారు.టీ. డీ.పీ కడప నగర ఉపాధ్యక్షులు పీ.మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఒక యువకుడు రక్తదానం పట్ల అవగాహన పొందితే ఎందరో యువకులకు రక్తదానం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు,రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలి అని అన్నారు . రోగికి అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని కోరారు, రక్త కొరత ఎక్కువ ఉండటంతో గర్భిణీ స్త్రీలు,తలసేమియా పేషెంట్లు ఇతర రక్త హీనతతో బాధ పడుతున్న రోగుల కోసం రక్తదాన శిబిరాలు విస్తృతంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,నరసింహ,నరేష్,హరి,మహేశ్,ఖూన్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ గౌస్ సయ్యద్,డైరెక్టర్ ఆంజద్, సభ్యులు సమీ,సైఫ్,రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 జాబితాను సిద్ధం చేస్తున్నాం

**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**-వీసి ద్వారా కలెక్టర్లలతో సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్**





కడప, అక్టోబర్ 1 (తరణం బ్యూరో) : ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025 ను ఎలాంటి పెండింగ్ లేకుండా సిద్ధం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)వివేక్ యాదవ్ కు వివరించారు.మంగళవారం రాజధాని అమరావతి నుంచి ఎస్ఎస్ఆర్ 2025 (ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025), రేసలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్,ఓటర్ల సర్వే ప్రక్రియ వంటి అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్)వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ హాజరయ్యారు.వీసిలో సీఈవో వివేక్ యాదవ్ ....ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2025 పురోగతిని జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల సర్వే ప్రక్రియ, దరఖాస్తుల పెండెన్సీ, డూప్లికేషన్ ఓటరు జాబితా తదితరు అంశాలపై జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2025 సంవత్సరం జనవరి 6న ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా తుది ప్రచురణ చేయాలన్నారు.అందుకు సంబంధించిన కార్యాచరణపై.. దిశానిర్దేశం చేశారు.విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... హౌస్ టు హౌస్ ఓటర్ల సర్వే ప్రక్రియ జిల్లాలో 99.45 శాతం పూర్తయిందని తెలిపారు.ఫారం-6 ఫారం-7,ఫారం-8 సంబంధించి 01 జనవరి 2023 నుండి 25 ఏప్రిల్ 2024 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించగా ఇంకా 4223 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుతం మృతుల వివరాలను, డూప్లికేషన్ ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు.మ్యాపింగ్ మరియు జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పెండింగ్ లేవని తెలిపారు. ఎస్ఎస్ఆర్ 2025 కి సంబంధించి అన్ని నియోజకవర్గాల వారీగా ఈఆర్ వోలు, ఏఈ ఆర్ వోలు, బిఎల్వోలకు ఇదివరకే శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సర్టిఫికేషన్ అప్డేషన్ మరియు వెరిఫికేషన్ అంశాలపై ఎలాంటి పెండింగ్ లేవని ఎలక్షన్ కమిషన్ కు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ఈనెల 29వ తేదీ నాటికి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 జాబితా తయారు చేస్తామని తెలిపారు.స్వీప్ నోడల్ ఆఫీసర్ గా నూతనంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నియమించామని తెలిపారుఈ కార్యక్రమంలో డిఆర్ ఓ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులకు మించిన దైవం లేదు

**-తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే నైతిక విలువలు నేర్పాలి**

**-పిల్లలు తమ తల్లిదండ్రుల వృద్ధాప్య దశలో ఆప్యాయ అనురాగాలతో సేవలందించాలి**

**-జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి**



కడప జిల్లా, అక్టోబర్,1 (తరణం బ్యూరో) :- ప్రతి ఒక్కరిలో వృద్ధ తల్లిదండ్రుల పట్ల, పెద్దలపట్ల గౌరవం ఇచ్చి నడుచుకోవాలని స్వభావం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాలులో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మానవత్వ మనుగడకు నైతిక విలువలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు మించిన దైవం లేదని తల్లిదండ్రులను గౌరవించి నడుచుకోవాలని, వృద్ధాప్యంలో వారిని చక్కగా చూసుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే మానవతా విలువలు, సుమతి శతకం, నీతి శతకం, పురాతన కథలను, పురాణాలను, ఇతిహాసాలను, సిద్ధాంతాలను చెప్పాలని అన్నారు. మన విద్యాభ్యాసంలో గొప్ప గొప్ప వ్యక్తుల గురించి చదువుకోవడం జరిగిందని వారంతా తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించి నడుచుకున్న వారేనని అన్నారు. భావితరాల వారికి ఆస్తిని సంపాదించి పెట్టే కంటే నైతిక విలువలను నేర్పాలని అన్నారు. మానవత్వం పరిమళించాలంటే నైతిక విలువలు తెలియాలని చెప్పారుపాఠశాలల విద్యార్థులకు వారంలో ఒకరోజు సుమతీ శతకం, నీతి శతకం, నైతిక విలువలపై బోధించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నెల రోజులకు ఒక మారు అనాధ, వృద్ధాశ్రమాలలో ఉన్నవారికి కాలలకు తీసుకువెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణంలో కాసేపు సేద తీర్చుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనాధ ఆశ్రమాలలో, వృద్ధాశ్రమాలలో ఉన్నవారికి ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాలను పొందేల చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఆరోగ్యపరమైన చికిత్సలు అందించేందుకు హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని, 104 వాహనాన్ని పంపించడం జరుగుతుందని చెప్పారు. అలాగే అనాధలు, వృద్ధులకు కౌన్సిలింగ్ చేసి సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్ను ఏర్పాటు చేస్తామన్నారు. వయోవృద్ధులకు ఊతమిచ్చే విధంగా తప్పక ముందుకు వస్తామన్నారు. మంచి చెడులు ఒకే చోట ఉంటాయని మంచిపై మనుగడ ఆధారపడి ఉంటుందన్నారుతొలుత జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి స్వాతంత్ర సమరయోధుల కుటుంబ వారసులను, వయోవృద్ధులను, వృద్ధాశ్రమాల హక్కులను సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటితోపాటు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్, డి ఆర్ డి ఎ పి డి ఆనంద్ నాయక్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్, అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాప్యం గౌరవం గా ఉండాలి




కడప అక్టోబర్ 1 (తరణం ప్రతినిధి) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రెటరీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే "అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని" చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్, బృంద ఓల్డ్ ఏజ్ హోమ్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ ఒకటో తేదీన నిర్వహించబడుతుంది అని అన్నారు. పెద్దలపట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణలోని తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో జరుపుకోవాలని ఆవశ్యకతను గుర్తించారు. మొట్టమొదటిసారిగా వియన్న లో 1984వ సంవత్సరంలో వయోవృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించారని అన్నారు. సీనియర్ సిటిజెన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడారని అన్నారు . మొట్టమొదటిసారిగా 1991 అక్టోబర్ ఒకటవ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. వృద్ధుల సహకారాన్ని గుర్తించడానికి వారి జీవితాలను ప్రభావితం చేసే సమస్యలను పరిశీలించడానికి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాము అని అన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు అని అన్నారు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును అని అన్నారు. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు అని అన్నారు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ పి మనోహర్, సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.